క్లుప్తంగా

ముస్తాబవుతున్న మండపాలు



వెంకటాపురం(కె): మండలంలో దుర్గాదేవి నవ రాత్రి వేడుకలకు ఉత్సవ మండపాలను నిర్వాహకులు ముస్తాబు చేస్తున్నారు. పరిధిలోని వీర భద్రవరంలో, మండల కేంద్రంలోని శివాలయం వీధి, శివాలయం సెంటర్, మహ లక్ష్మిగుడి సెంటర్, దుర్గమ్మగుడి, స్టేట్ బ్యాంక్ సెంటర్‌లో దుర్గానవరాత్రి వేడుకల ఆదివారం మండపాలను సిద్ధం చేశారు. చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం, రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

కొనసాగుతున్న సమ్మె



ఏటూరునాగారం: మండల కేంద్రంలో చేపట్టిన ఆశ్రమ గిరిజన పాఠశాలల డైలీవేజ్ వర్కర్ల సమ్మె కొనసాగుతుంది. పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మె చేపట్టగా ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు మద్దతు తెలిపారు. బతుకమ్మలను పేర్చి ఆటలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమలో రవి, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం ఆవిర్భావ వేడుకలు



మంగపేట: మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్ వద్ద అంబేడ్కర్ యువజన సంఘం ఆవిర్భావ వేడుకలను ఆ సంఘం మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దీగొండ కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేడ్కర్ దేశం కోసం, బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రాసి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జయరాజు, శ్రీనివాసాచారి, బీజేపీ నాయకులు లింగంపెల్లి శ్రీనివాసరావు, పాడెం రవీందర్, జబ్బరవి, సారంగపాణి, మల్లయ్య, పూసల నర్సింహారావు పాల్గొన్నారు.

వైద్య సేవలపై అవగాహన



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఒకేషనల్ ఇంటర్మిడియేట్ విద్యార్థులకు కోర్స్(ఇంటర్నీష్ క్లాసెస్)లో భాగంగా ఒకేషనల్ ట్రైనర్ విజయ ఆధ్వర్యంలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు. కోర్స్‌లో భాగంగా మండల కేంద్రం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్యం అందిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే వైద్య సిబ్బందితో కలిసి రోగులకు బీపీ, జ్వర పరీక్షలు, గ్లూకోస్ పెడుతున్న తీరులో శిక్షణ పొందారు. దసర సెలవుల్లో భాగంగా వారం రోజుల పాటు వైద్య సేవలపై విద్యార్థులు శిక్షణ తీసుకోనున్నట్లు ట్రైనర్ విజయ తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం



మల్హర్: చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం తాడిచర్లలోని పాత జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని రెనీ ఆస్పత్రి గోదావరిఖని రుద్ర సత్యం బాబు పిల్లల ఆస్పత్రుల సహకారంతో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సత్యం బాబు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మీనారాయణ చిన్నపిల్లలు, పెద్దవారిలో వస్తున్న సీజనల్ వ్యాధులు, బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ మెగా హెల్త్ క్యాంపు ద్వారా 500 మందికి పరీక్షలు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. అనంతరం అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల మాజీ సర్పంచ్ మల్క మోహన్‌రావు, అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ పటేల్, సభ్యులు గంగాధరీ సమ్మయ్య ఉన్నారు.

చల్వాయిలో బతుకమ్మ ఆడటానికి వెళ్తున్న మహిళలు



ఏటూరునాగారం: బస్టాండ్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మంగపేట: కమలాపురంలో..







బతుకమ్మలతో మహిళలు

వైభవంగా బతుకమ్మ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆదివారం మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను ఆడపడుచులు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను అలంకరించారు. బతుకమ్మ బతుక మ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



వెంకటాపురం(కె): బతుకమ్మ పేర్చుతున్న మహిళలు



మంగపేట: బతుకమ్మను పేర్చుతున్న మహిళ



పస్రా రామాలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు





బతుమక్మలతో చిన్నారి, మహిళ



మంగపేటలో..



వాజేడు: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మంగపేటలో..



మంగపేటలో..



మంగపేట: బుచ్చంపేటలో..



వెంకటాపురం(ఎం)లో..



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(ఎం): బతుకమ్మ ఆడేందుకు వస్తున్న మహిళలు



మంగపేటలో..



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం: రామాలయంలో..

సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారానికి ఈనెల 23న వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సమ్మక్క ఆర్చీ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి జాతరకు ముందుగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర చైర్మన్ అరెం లచ్చు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వర్ రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి సతీష్ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు యాషాడపు మల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొల్లు దేవేందర్

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..

- కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు దేవన్

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం అని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు దేవన్ అన్నారు. ఎమ్మెల్యేపై బీఆర్‌ఎస్ నాయకులు అనుచిత వాఖ్యలు చేశారని ఆదివారం అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా దేవన్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని సత్యనారాయణరావు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, మాజీ కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్ రవీందర్, సజ్జనపు స్వామి, చల్ల రేణుక, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు అంబాల శ్రీనివాస్, క్యాతరాజు సాంబమూర్తి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య మహేష్‌రెడ్డి, నాగపూరి సమ్మయ్య, సహదేవ్, పానుగంటి హారిక, పైడిపల్లి రమేష్, శ్రీనివాస్,బొతు రాజేష్, పొనకంటి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

రేగొండ: మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య విమర్శించారు. మండల కేంద్రలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలో చేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల మద్దతుతో పలు పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు .భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పున్నం రవి, వీర బ్రహ్మం, గండి తిరుపతి, దేవేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్: కేటీకే ఓసీ–2లో ఎస్‌వీఈసీ కంపెనీ ప్రైవేట్ వోల్వో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ అధ్యక్షుడు బడితెల మహేందర్ అధికారులను, ఎమ్మెల్యే సత్యనారాయణరావును కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డ్రైవర్లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతీ నెల 10లోపు జీతాలు చెల్లించాల్సి ఉండగా ఎప్పుడు ఖాతాలో జమ చేస్తారో తెలవడం లేదన్నారు. వేతనాలు సరైనా సమయంలో చెల్లించాలన్నారు. డ్రైవర్లు మాట్లాడుతూ.. ఎస్‌వీఈసీ కంపెనీలో ఓ అధికారి తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని వాపోయారు. ఈ సమావేశంలో గుమ్మడి రమేష్, బోద్దుల హరీశ్, సతీష్, చంద్రమౌళి, రంజిత్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ కరువు

- గ్రామ పంచాయతీల్లో కదలని ట్రాక్టర్లు
- గ్రామాల్లో నిలిచి పోయిన చెత్త సేకరణ

మంగపేట: మండలంలో పారిశుద్ధ్య పనులపై సంబంధిత మండల అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో గ్రామాల్లో చెత్త సేకరణ పూర్తిగా నిలిచి పోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోజు వారీగా గ్రామాల్లో తడిపొడి చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన ట్రాక్టర్ల నిర్వహణకు డీజిల్ కొనుగోలుకు డబ్బులు లేవని, మరికొన్ని పంచాయతీల్లో ట్రాక్టర్లు రిపేరు చేయించేందుకు డబ్బు లేవని చెపుతూ పంచాయతీ అధికారులు ట్రాక్టర్లను బయటకు తీయకుండా పక్కన పెడుతున్నారని వాపోతున్నారు. దీంతో మండలంలో ఒకటి రెండు గ్రామ పంచాయతీలలో తప్ప మండల వ్యాప్తంగా చెత్త సేకరణ పూర్తిగా నిలిచి పోయింది. గతంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వాహణకోసం చెత్త సేకరణకు కొనుగోలు చేసిన రిక్షాలను వినియోగించక పోవడంతో అందులో 90 శాతం కనుమరుగురయ్యాయి. మచ్చుకు కొన్ని పంచాయతీ వద్ద నేటికి తుప్పు పట్టి కనిపిస్తున్నాయి. వాటి విధంగానే ట్రాక్టర్లు కూడా తుప్పు పట్టి పోయే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు.

పట్టించుకోని అధికారులు

గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన కొందరు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీలలో నిధులు లేవని చెపుతూ నిర్వహణ బాధ్యతను పంచాయతీ సిబ్బందికి అప్పగించి వెళ్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ప్రత్యేకధికారులు సైతం జీపీలకు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటం, పంచాయతీల నిర్వహణపై మండల స్థాయి అధికారులు పట్టించుకోక పోవడంతో పంచాయతీల పాలన దారుణంగా మారిదని ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని వాపోతున్నారు.



మంగపేటలో రోడ్డు పక్కన పడేసిన చెత్త



రాజుపేటలో తుప్పుపట్టిన చెత్త సేకరణ రిక్షా



బ్రాహ్మణపల్లిలో రిపేరుకురావడంతో పక్కన నిలిపిన ట్రాక్టర్

గ్రామాలు అస్తవ్యస్తం



మండలంలో గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. సమస్యలు పరిష్కరించాలని అడిగితే ప్రభుత్వం అభివృద్ధి నిధులు విడుదల చేయడం లేదని పన్నుల ద్వారా వచ్చే ఆదాయం సిబ్బంది వేతనాలకే సరిపోవడం లేదని సమాధానం చెపుతున్నారు.

– సురేష్, తెలంగాణ అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు

చర్యలు తీసుకుంటాం..



పంచాయతీల్లో నిధులు లేవని పారిశద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం. అదే విధంగా రిపేర్లు, డీజిల్‌కు డబ్బులు లేవని ట్రాక్టర్లను నడపకుండా పక్కన పెట్టినా చర్యలు తప్పవు.

– దేవరాజ్, జిల్లా పంచాయతీ అధికారి

నగదు అందజేత

చిట్యాల: మండలంలోని చల్లగరిగలో బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకుని క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్‌చార్జ్, బీఆర్‌ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు కోరపల్లి రాజేశ్ ఆదివారం క్రీడాకారులకు రూ.5వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్లు కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, కర్రె అశోక్ రెడ్డి, క్రికెట్ క్రీడా కమిటీ అధ్యక్షుడు ఇంచర్ల రాకేశ్, గ్రామస్తులు మార్క నగేష్ శ్రీకాంత్, వేణు, గొల్లపల్లి రాజు, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, దామెర రాజు పాల్గొన్నారు.



క్రీడాకారులతో రాజేశ్